క్లుప్తంగా

అసత్యపు ప్రచారం సరికాదు



తెయూ(డిచ్‌పల్లి): సీఎం రేవంత్‌రెడ్డిపై అసత్యపు ప్రచారం చేయడం సరికాదని, వెంటనే మాజీ మంత్రి హరీష్‌రావు సీఎంకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం డిమాండ్ చేశారు. తెయూ క్యాంపస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో పరోక్షంగా బీజేపీకి ఓట్లు వేయించారని హరీష్‌రావు అసత్యపు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. సరైన సమాచారం తెలుసుకోకుండా సీఎంపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. నాయకులు రాజేందర్, మహేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బకాయి బిల్లులు చెల్లించండి

నిజామాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికులకు 5నెలలుగా పెండింగ్ ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం డీఈవో దుర్గాప్రసాద్‌కు వారు వినతిపత్రం అందించారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓమయ్య మాట్లాడుతూ.. స్కూళ్లు ప్రారంభమై నెల గడుస్తున్నా నేటికీ మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించాల్సిన ఐదు నెలల బకాయి బిల్లులు, వేతనాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎండీఎం కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రతినిధులు చక్రపాణి, సాయమ్మ, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ వర్తింపజేయాలి




నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వ మెమో 57 ఆధారంగా ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని డీఎస్సీ 2003 పాత పెన్షన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాడవేటి వినోద్‌కుమార్ కోరారు. ఈమేరకు సోమవారం ఆయన ప్రొ.కోదండరాంకు వినతి పత్రం సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నాయకులు విజయ్‌కుమార్, గుత్ప ప్రసాద్, గైని గంగారాం, నారాయణరెడ్డి, అమర్‌నాథ్ పాల్గొన్నారు.

ప్రత్యేక మహాజన సభలు



జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్, అర్గుల్, బ్రాహ్మణపల్లి ప్రాథమిక సహకార సంఘాలలో సోమ వారం ప్రత్యేక మహాజన సభలు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతు భరోసా పథకంపై అన్నదాతల అభిప్రాయాలను సేకరించారు. జిల్లా సహకార సంఘం సూపరింటెండెంట్ పోశన్న, సొసైటీ చైర్మన్లు నాగుల శ్రీనివాస్, గంగారెడ్డి, అన్వేష్‌రెడ్డి, సీఈఓలు దయాసాగర్, తిరుపతి రెడ్డి, డైరెక్టర్లు నడిపి రాజన్న, వసుంధర భోజన్న, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తే ఉద్యమిస్తాం



సిరికొండ: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తే మా పార్టీ పక్షాన ఉద్యమిస్తామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు రమేష్ హెచ్చరించారు. ఈమేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమ వారం ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్ కు వినతిపత్రం అందచేశారు. గెస్ట్‌హౌజ్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. స్థలం కబ్జా కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులు, అధికారులపై ఉందన్నారు. పార్టీ నాయకులు దామోదర్, ఆశిష్, లింబాద్రి, సా యారెడ్డి, కిషోర్, అనీస్, బబ్లు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఏడాది జైలు

ఖలీల్‌వాడి: చోరీ కేసు లో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష పడినట్లు ఎస్సై ప్ర వీణ్ తెలిపారు. వివరాలు.. నగరంలోని సుభాష్‌నగర్ జిమ్, స్విమింగ్ పూల్‌లోని మురికి కాలువ ఇనుప గేట్ వాళ్లను ఎత్తుకెళ్లేందుకు యత్నించిన గౌతంనగర్‌కు చెందిన కిరణ్, చందులను సిబ్బందిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. దీనికి సంబంధించిన ఛార్జ్‌షీట్‌ను పోలీసులు కోర్టులో దాఖలు చేశారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ రహీమోద్దీన్ వాదనలు వినిపించారు. దీంతో ఇద్దరికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ జడ్జి చైతన్య తీర్పు ఇచ్చారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

- పరిసరాలను శుభ్రంగా ఉంచాలి
- మేయర్ దండు నీతూకిరణ్



మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్



మాలపల్లి పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న మేయర్

నిజామాబాద్‌నాగారం : వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ దండు నీతూకిరణ్ తెలిపారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో గల మేయర్ చాంబర్‌లో సోమవారం ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమలు నిలిచిన నీటిలో పెరిగే అవకాశం ఉందన్నారు. కుళాయిలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని దోమలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ ద్వారా తీసుకోవాల్సిన చర్యలు చేపడుతున్నామన్నారు. నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయటం, మురికినాళాల పూడికతీయటం పూర్తి చేస్తామన్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తున్నమన్నారు. ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాలలో నీరు నిలిచినట్లైతే నీటిని తొలగించే యంత్రాంగం ఉందన్నారు. అలాగే ప్రతి జోన్ పరిధిలో సిబ్బంది అందుబాటులో ఉంటున్నారన్నారు.

మాలపల్లి పీహెచ్‌సీ తనిఖీ

నగరంలోని ప్రభుత్వ ఆస్పత్రిని, మాలపల్లి పీహెచ్‌సీని మేయర్ నీతూకిరణ్ సోమవారం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సమయ పాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. హాస్మీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని మేయర్ తనిఖీ చేశారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.

పరీక్షలు వాయిదా వేయాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఈ నెల 15 నుంచి జరగనున్న పీజీ, ఎంఈడీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు తెయూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సోమవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ.. వివిధ పోటీ పరీక్షల నేపథ్యంలో ఆగష్టు వరకు పరీక్షలను వాయిదా వేయాలని కోరారు. ఈ నెల 18నుంచి ఆగష్టు 5వరకు డీఎస్సీ, ఆగష్టు 7, 8 తేదీల్లో గ్రూప్–2 పోటీ పరీక్షల షెడ్యూల్ ఉన్న నేపథ్యంలో సెమిస్టర్ పరీక్షలు పోటీ పరీక్షల సన్నద్ధతపై ప్రభావం చూపుతాయన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పీజీ, ఎంఈడీ రెగ్యులర్ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని విన్నవించారు. ఇన్‌చార్జీ వీసీతో మాట్లాడి నిర్ణయం వెలువరిస్తామని రిజిస్ట్రార్ హామీ ఇచ్చారు. నాయకులు శివ, సాయి, అమృత్‌చారి, గోపాల్, కార్తీక్, సంతోష్, వినోద్, హరికృష్ణ, సుధాకర్ ఉన్నారు.

ఆధ్యాత్మికం..

వైభవంగా కోట మైసమ్మ ఆలయ వార్షికోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోట మైసమ్మ ఆలయ వార్షికోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని, అమ్మవారికి ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీతో కలిసి ఆయన అమ్మవారి వెండి ఆభరణాలు ఊరేగింపుగా తీసుకువచ్చి, అమ్మవారికి సమర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోటగల్లీ మైసమ్మ అమ్మవారి ఆశీర్వాదం ఇందూరు నగర ప్రజలందరిపై ఉండాలన్నారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీసభ్యులు సన్మానించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు అంతరెడ్డి దేవేందర్‌రెడ్డి, కన్వీనర్ సిరిగాద ధర్మపురి, శక్తికేంద్ర ఇన్‌చార్జి పల్నాటి కార్తీక్, వెండి ఆభరణాల దాత చింతకాయల రాజేందర్, భక్తులు పాల్గొన్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో రవీందర్



పాల్గొన్న పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది

డిచ్‌పల్లి: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో విజయవంతం చేయాలని డిచ్‌పల్లి ఎంపీడీవో రవీందర్ సూచించారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో ఎంపీడీవో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తాగునీరు సరఫరా చేసే ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, ఏపీవో సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం



ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

ఇందల్వాయి: మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో నిర్మించిన ఓపెన్ జిమ్‌తో పాటు హెల్త్ సబ్ సెంటర్‌ను సోమవారం ఎంపీపీ రమేష్ నాయక్, జెడ్పీటీసీ సుమనరెడ్డి ప్రారంభించారు. గ్రామ ప్రజలు, యువకులు మెరుగైన ఆరోగ్యం కోసం జిమ్‌ను ఉపయోగించుకోవాలని వారు సూచించారు. బీఆర్ఎస్ నాయకులు ఆరేటి రఘు, పాశం కుమార్, సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు సమాచారం..

నేడు 'సమగ్ర వ్యవసాయం'పై అవగాహన

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతు వేదికలో మంగళవారం 'సమగ్ర వ్యవసాయం' అనే అంశంపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు డిచ్‌పల్లి ఏవో రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గం.లకు హైదరాబాద్ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా సమగ్ర వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

నిజామాబాద్‌నాగారం: నగరంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగరంలోని పలుచోట్ల వివిధ క్లబ్‌లు, సంఘాల ఆధ్వర్యంలో పలువురు వైద్యులను సన్మానించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. వైద్యుల సేవలను కొనియాడారు. కరోన సమయంలో ప్రాణాలకు తెగించి, ప్రజలకు వైద్య సేవలను అందించిన సిబ్బందిని అభినందించారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల ప్రతినిధులు, క్లబ్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



వైద్యులను సన్మానిస్తున్న పద్మశాలి సంఘ సభ్యులు



రోటరీక్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో..



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..



రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

నేడు ఎంపీటీసీలకు సన్మానం

మోపాల్: మండలంలోని ఎంపీటీసీల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో మంగళవారం మోపాల్ మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో లింగంనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు సకాలంలో హాజరుకావాలని ఎంపీడీవో కోరారు.

చార్టెడ్ అకౌంటెంట్‌కు..



సుభాష్‌నగర్: చార్టెడ్ అకౌంటెంట్ డే సందర్భంగా సోమవారం నగరంలోని సీఏ అంబ్రిష్ చందరానాను వారి సంస్థ కార్యాలయంలో రిటైర్డ్ వాణిజ్య శాస్త్ర ప్రొఫెసర్ సేర్ల దయానంద్ సన్మానించారు. సిబ్బంది ఘన్‌శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ హాస్టల్స్‌లో మరమ్మతులు

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్ హాస్టల్స్‌లో మౌలిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి సోమవారం తెలిపారు. ప్రతిఏటా వేసవి సెలవుల్లో హాస్టల్స్ భవనాలకు మరమ్మతులు చేపడతామన్నారు. ఈక్రమంలో సోమవారం హాస్టల్స్‌లో మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. సెలవుల్లో సైతం లైబ్రరీతో పాటు హాస్టల్స్‌ను తెరిచి ఉంచామని పేర్కొన్నారు. జూన్ 13న కళాశాలల పునఃప్రారంభం అనంతరం మరమ్మతులు చేపట్టామని త్వరలో పూర్తవుతాయని రిజిస్ట్రార్ తెలిపారు.

సంక్షిప్తం



మున్సిపల్ కమిషనర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మంద మకరందు పుట్టిన రోజు సందర్భంగా సోమవారం మేయర్ దండు నీతూకిరణ్ దంపతులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాజేష్‌యాదవ్‌కు పురస్కారం



నిజామాబాద్‌నాగారం: నగరానికి చెందిన విద్యుత్ శాఖ ఉద్యోగి రాజేష్‌యాదవ్ బుద్ధ పూర్ణిమ జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి మాజీ ప్రధాని భారతరత్న పీవీ నర్సింహా రావ్ జయంతి ఉత్సవాలు సందర్భంగా సోమవారం కరీంనగర్‌లో పురస్కారాలు అందజేశారు. ఈమేరకు రాజేష్‌యాదవ్‌కు సంస్థ జాతీయ చైర్మన్ పోలోజ్ రాజ్‌కుమార్ పురస్కారం అందజేశారు.

విద్యార్థికి సిల్వర్ మెడల్



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కేంద్రీయ విద్యాలయం విద్యార్థి ఇంశాంక్ అంతర్రాష్ట్రీయ హిందీ ఒలంపియాడ్ యోజన సిల్వర్ మెడల్ అందుకున్నట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ సోమవారం తెలిపారు. 5వ తరగతి చదువుతున్న ఇంశాంక్ గతంలో నిర్వహించిన అంతర్ రాష్ట్రీయ హిందీ ఒలంపియాడ్ పడక్ యోజన, హిందీ వికాస్ మంచ్ పరీక్షల్లో పాల్గొని, ప్రతిభ చూపారన్నారు.

మార్కెట్‌యార్డులో డీఎస్ సంతాపసభ



డీఎస్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు

సుభాష్‌నగర్: నగరంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ, ది నిజామాబాద్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు డి శ్రీనివాస్ సంతాప సభ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా డీఎస్ చిత్రపటానికి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కమల్ కిషోర్ ఇనానీ, ప్రధానకార్యదర్శి మల్లేష్, కోశాధికారి ధాత్రిక రాజేందర్ పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డీఎస్‌కు మార్కెట్ కమిటీతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు మాస్టర్ శంకర్, రాజు సేట్, సాయిబాబా గంగారెడ్డి, సంఘ సభ్యులు, గుమాస్తా సంఘం, దడువాయి, హమాలీ, చాటా సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మృతి చెందడంతో సోమవారం నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు సంతాపాన్ని ప్రకటించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. న్యాయవాదులు విధులకు దూరంగా ఉండాలని తీర్మానించారు. జగన్ మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. డి. శ్రీనివాస్ రాజకీయలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. బార్ ప్రతినిధులు రాజేందర్‌రెడ్డి, వసంతరావు, రాజు, పిల్లి శ్రీకాంత్, సురేష్, అయూబ్, మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పారితోషికం లేని బీసీజీ సర్వే నిలిపేయాలి



వినతిపత్రం అందజేస్తున్న, నూర్జహాన్, ఆశలు

సుభాష్‌నగర్: ఆశావర్కర్లకు పారితోషికం లేని బీసీజీ (టీకాలకు సంబంధించి) సర్వే రద్దు చేయాలని, ఎక్కడా లేనివిధంగా జిల్లాలో ప్రయోగాత్మకంగా సర్వే పేరుతో కొత్త సంస్కరణలు తీసుకురావడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు ఇప్పటికే పని భారం ఉందని, రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నారని ఆరోపించారు. బీసీజీ సర్వే విధానాన్ని అమలు చేయాలని, మెటీరియల్ ఇవ్వకుండానే జిరాక్సులు చేయించుకోవాలని, ప్రయాణ చార్జీలు భరించాలని పేర్కొనడం సరికాదన్నారు. అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు మళ్లీ నూతన ప్రవేశ పరీక్ష విధానాన్ని తీసుకురావడం శోచనీయమని, దీంతో వారు భయాందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ఆశల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కోశాధికారి రేణుక, సభ్యులు సుకన్య, సర్సా, అరుణ, సుమలత, వనిత, ఆసియా, రేవతి, హనీఫా, సుప్రియ, సుజాత, లలిత, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

నేలకూలిన వృక్షం.. ట్రాఫిక్‌కు అంతరాయం



నగరంలోని ప్రగతి నగర్ నుంచి బస్వా గార్డెన్ వెళ్లే రోడ్డుపై మధ్యాహ్నం రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షం నేలకూలింది. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి భారీ వృక్షాన్ని తొలగించారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

బాల్కొండ ఎస్సైగా యాసిర్ అరాఫత్

బాల్కొండ: బాల్కొండ ఎస్సైగా యాసిర్ అరాఫత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ని ర్మల్ జిల్లా దస్తురాబా ద్ నుంచి బదిలీపై ఇక్క డికి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా విధుల నిర్వర్తించిన గోపి నిర్మల్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. నూతన ఎస్సైకి సిబ్బంది స్వాగతం పలికారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,900	వెండి (కిలో)	92,000
22 క్యారెట్స్	67,240	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	60	100
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	30	50
జిల్మినుకాయ	80	100	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	75	గోబిపువ్వు	60	80
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	70	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	100	గోరుచిక్కుడు	60	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	60	80	– సుభాష్‌నగర్		

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కల్కి–2898 ఏడీ(తెలుగు)–11.20, 2.55, 6.30, 10.05
స్క్రీన్-2	కల్కి–2898 ఏడీ (తెలుగు) – 10.00
స్క్రీన్-3	కల్కి–2898 ఏడీ (3డీ తెలుగు) – 11.50, 3.25,7.00, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కల్కి–2898 ఏడీ(3డీ తెలుగు)–8.00, 11.45, 3.30,7.15, 11.00
స్క్రీన్-2	కల్కి–2898 ఏడీ(3డీ తెలుగు) – 10.45, 2.30, 6.15, 10.00 మహారాజ (తెలుగు) – 1.00, 7.45
స్క్రీన్-3	కల్కి–2898 ఏడీ (తెలుగు) – 5.40, 9.10, 12.40, 7.10, 10.40 మహారాజ(తెలుగు)– 4.10
స్క్రీన్-4	కల్కి–2898 ఏడీ (తెలుగు) – 8.30, 12.15 కల్కి–2898 ఏడీ (హిందీ)– 6.45, 10.30 ముంజ్య (హిందీ)– 4.00
దేవి	కల్కి–2898 ఏడీ(తెలుగు)
నటరాజ్	కల్కి–2898 ఏడీ(తెలుగు)
విజయ్	కల్కి–2898 ఏడీ(తెలుగు)

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

వేల్పూర్: రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డి పేర్కొన్నారు. పచ్చలనడ్కుడ సొసైటీలో సోమవారం అన్వేష్‌రెడ్డిని సొసైటీ చైర్మన్ లింబారెడ్డి, డైరెక్టర్లు సన్మానించారు. అనంతరం వారు రైతుల అభిప్రాయాలు స్వీకరించారు. భీమ్‌గల్ ఏడీఏ మల్లయ్య ఉన్నారు.